# ఒక్కసారి...

**సామర్ల లక్ష్మీరాజ్**

> ఎవరో తలుపులు దబదబా బాదుతున్న చప్పుడు. తీరా చూస్తే — ఎదురుగా మక్కి! పరిగెడుతూ వచ్చిందేమో ఒకటే ఒగరుస్తో... ఆయాసంతో పైకి కిందకి కదులుతోన్న గుండెలుతడిసి ఒంటికి అతుక్కుపోయిన చీరరవికలో...

"ఊ... అనవే మక్కి! ఒక్కసారికి — అదీ ఒక్కరాత్రికి. ఒకే ఒక్క రాత్రి నా కోరిక తీర్చావంటే వెయ్యి రూపాయలు. నీ కట్టుబాట్లన్నీ పక్కకు నెట్టేసి నా పక్క మీదకొచ్చావంటే నీ ఒళ్ళో వెయ్యి రూపాయలు వాలతాయి. ఒప్పేసుకోవే?!" రాయుడు గొంతులో ఎంత ఆపుకుందామన్నా ఆగని తమకం.

"ఏంటయ్యా?! నువ్వనేది? అట్టాటి ఇట్టాటి దాన్ని కాదయ్యా నేను. ఒళ్ళు వంచి కష్టపడేదాన్నే కాని ఒళ్ళమ్ముకు బతికేదాన్ని కాదయ్యా నాను. ఇంకెప్పుడూ 'ఆ' వూసెత్తబాకయ్యా నా కాడ!" మక్కి మాటల్లో వాడితేలిన పదును.

రెండు కాళ్ళ మధ్యా పంచెలా పైకి మోకాళ్ళ వరకూ ఎగగట్టిన సన్నంచు ముతకచీర — శనగపూవు రైకలో మక్కి — కాలిపిక్కలు బలంగా దృఢంగా కొట్టొచ్చినట్టుగా కనిపిస్తూ పూతరేకులు మట్టిలా నడుం మీద ముడతలతో — నన్ను ఢీ కొట్టే మగాడే లేడంటూ గర్వంగా పెరిగిన ఎత్తయిన హిమశిఖరాలతో స్వారీ వేయటానికి సిద్ధం చేయబడిన జాతి గుర్రంలా వుంటుంది. అందుకే రాయుడు అంత మనసుపడ్డాడు మక్కిమీద — పనిమనిషని చూడకుండా!

"అబ్బ! నీ యవ్వ... ఈ పతివ్రత కబుర్లు నా దగ్గర సెప్పమాకే! ఎదకొచ్చిన గేదెలా వుండి కూడా 'వట్టి' పోతున్నావు. నీ మొగుడి సంగతి అంటావా? ఎలాగూ వాడు వేరకానివాడు, 'వేవ' లేనివాడు. రోజూ నీకు పస్తులేగా అందుకే ఒకేఒక్కసారి నా కోరిక తీర్చు! నిన్ను అందలం ఎక్కిస్తా!"

"ఏటయ్యా! నీ గోల! ఇందాకటి నుండి సూత్తన్నా! ఎవరైనా వింటే నవ్విపోతారయ్యా! నాను అలాంటిదాన్ని కాను! నన్ను ఒగ్గేయి!"

"ఏవిటే మహా ఇదైపోతున్నావు నీకే మా లావు అందముందనీ! అబ్బ! మక్కి ఒప్పేసుకోవే అమ్మగారికి తెలుస్తుందని భయమా? — మూడోకంటికి తెలీకుండా కానిచ్చేయనూ! అసలు ఒక్కరాత్రికి ఏం ఖర్మ? నువ్వు ఒప్పుకుని అన్నీ యిప్పుకుంటానంటే ఏకంగా నిన్ను వుంచేసుకుంటా — ఇక మాస్కో — నా సామిరంగా — వూరి సివర మామిడి తోపులో ఓ పెంకుటిల్లు... ఏటా మాగాణి పంట నీ దోసిట్లో వుంటాయి"

"సీసీ! ఆ బతుకు ఓ బతుకేనా బావిలో దూకి సావక! నీ రంగు కాయితాలు సూసుకుని రంగులు మార్చేటంత సవకరకం కాను నేను! అయినా పెద్దింటిబాబుకి పెద్దబుద్ధుండాలి. కాని ఈ ఎదవ బుద్దేంటయ్యా? అమ్మగారికి మాటివ్వానని పన్లో కొస్తున్నా! ఇంకెప్పుడూ ఈ పోరంబోకు వేషాలు నాకాడ ఎయ్యకు! వస్తా!" బొడ్లో దోపిన చెంగు ఓ దులుపు దులిపి విసురుగా వెనుదిరిగింది మక్కి.

* * *

హోరున వీస్తున్న గాలి...

కుండపోతగా కురుస్తోన్న వర్షం...

గాలికి కిటికీ రెక్కలు టపటపా కొట్టుకుంటున్నాయి. గొంతులోంచి గుండెలోకి జారిన విస్కీ నిషా — జివ్వుమనిపించే చల్లగాలి... రాయుడి ఒంట్లోని నరాలు ఆడతోడు కోసం కోరికతో మెలిపెడుతున్నాయి. సమయానికి ఇంట్లో లేకుండా పుట్టింటికి వెళ్ళిన భార్యపై విపరీతమైన కోపం ముంచుకొచ్చింది అతడికి.

ఎవరో తలుపులు దబదబా బాదుతున్న చప్పుడు. తీరా చూస్తే — ఎదురుగా మక్కి!

పరిగెడుతూ వచ్చిందేమో ఒకటే ఒగరుస్తో... ఆయాసంతో పైకి కిందకి కదులుతోన్న గుండెలు.. వర్షానికి తడిసి ఒంటికి అతుక్కుపోయిన చీర రవికలో అందాలన్నీ ఆరబోస్తూ...

వర్షానికి కరిగి నాసిక మీద నుండి జాలువారుతోన్న కుంకుమ నీళ్ళు... తలలోంచి మంచి ముత్యాల్లా బొట్లు బొట్లుగా రాలుతోన్న నీళ్ళు... మక్కి అచ్చంగా సత్యం శివం సుందరంలోని జీనత్అమన్‌లా దర్శనమిస్తూ...

రాయుడు తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. గొంతు పెగుల్చుకుని—

"ఏవిటే మక్కి?! ఈవేళప్పుడు నువ్వు ఇక్కడికి... అసలు నువ్వు నువ్వేనా అంట!" అయోమయంగా అడిగాడు.

ఓ నిమిషం మౌనం "ఈ రాత్రి మీ కోరిక ఈడేర్చటానికి వచ్చినావయ్యా!" అతినెమ్మదిగా వచ్చింది మక్కి నోట్లోంచి జవాబు.

"అయ్యబాబోయ్! నిజంగానే! నీకు నా మీద మనస్సవ్వటం అయితే ఇక చూస్కో ఈ రాత్రి శివరాత్రే..." రాయుడు రెట్టించిన ఉత్సాహంతో మక్కి నడుం చుట్టూ చెయ్యేసిమీదకు లాక్కున్నాడు.

"అయ్యా! కోడికూయక ముందే — తెల్లారగట్టే నన్ను వదిలేయయ్యా! నాను బీగ ఎల్లాలి!"

"అలాగేలేవే!" మక్కి మీదకు జరుగుతూ ఊ కొట్టాడు.

"అవునూ! ఎన్నాళ్ళబట్టో వెంటబడి అడుగుతుంటే ఛీ కొట్టావు. ఈ రోజేంటి? — నీ అంతట నువ్వే వచ్చావు. ఏవిటి విశేషం..."

"నీ మొగుడి జబ్బు తగ్గాలంటే ఆపరేసను సెయ్యాలి ఆపరేసనుకి డబ్బు అవసరం. ఓ వెయ్యి రూపాయలు ప్లటూ — అన్నాడయ్యా డాక్టర్‌బాబు దిక్కుమొక్కులేని దాన్ని నాకెవరిస్తారయ్యా వెయ్యి రూపాయలు. అందుకే సిగ్గిడిచి సగం చచ్చి మానం నీకు అమ్ముకుంటో..."

దుఃఖంతో — బాధతో పూడుకుపోయింది మక్కి కంఠం. ఆమె జవాబు విన్న రాయుడిలో—

కొండచిలవను కౌగలించుకున్న ఫీలింగ్ — శవంతో సంభోగిస్తున్న జలదరింపు అతని మేనిలో చటుక్కున వదిలేసాయి మక్కిని రాయుడి చేతులు. చివాలున లేచాడు పైకి—

భర్త కోసం అతడి బాగుకోసం తప్పనిసరి పరిస్థితిలో తప్పుదారి పట్టిన మక్కి వ్యక్తిత్వం.

భార్య పుట్టింటికి వెళితేనే తాళలేక పరపొందు కోసం వెంపర్లాడే తను... అసలు పెళ్ళాం ఉన్నా కూడా ఓ 'కీప్'ని మెయింటైన్ చేయటం ఓ